## లోక్ అదాలత్‌లో 714 కేసులు పరిష్కారం : జడ్జి దుర్గాప్రసాద్

**జహీరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** మండల లీగల్ సర్వీసెస్ కమిటి జహీరాబాద్ ఆధ్వర్యంలో శనివారం కోర్టు కాంప్లెక్స్‌లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 714 కేసులు పరిష్కారం అయినట్లు సీనియర్ సివిల్ జడ్జి డి దుర్గా ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సివిల్ విభాగంలో 2 కేసులు, క్రిమినల్ విభాగంలో 9 కేసులు,64 బ్యాంకు పిల్సీ, బిఎస్ఎన్ఎల్ కేసులు, 1 ఎకయిజ్ కేసు, 6 38 పెటీ కేసులు పరిష్కారం అయినట్లు ప్రకటించారు. ఆయా కేసులలో 70లక్షల 77వేల 938 రూపాయలు వసూలు అయినట్లు పేర్కొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి దుర్గా ప్రసాద్




## ఉద్యోగుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

**పాపన్నపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగుల హక్కులను తెలంగాణ ప్రభుత్వం కాలరాస్తోందని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం స్థానిక విలేఖరులతో శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ మలి దశ ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర కీలకం అన్నారు. సకల జనుల సమ్మెలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ ఉద్యోగాలను పణంగా పెట్టి ఉద్యమించారని గుర్తు చేశారు. సమైఖ్య రాష్ట్రంలో ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలిస్తే కోల్లాడి తెచ్చుకున్న ధనిక తెలంగాణ రాష్ట్రంలో 20వ తేదీ వరకు జీతాలందని దౌర్భాగ్య స్థితి దాపురించిందని మండిపడ్డారు. జీతాలు సకాలంలో అందక ఈఎంఐ, రూం అద్దెలు కట్టుకోలేకపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఆరోగ్యానికి ఎంత ఖర్చయినా ప్రభుత్వం కేవలం 1లక్ష లోపు మాత్రమే ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి టిఆర్ఎస్ శాసన సభ్యులు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుపై ఒత్తిడి తెచ్చి పరిష్కారం అయ్యేలా చూడాలని హితువు పలికారు.



తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## తిరంగా ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, ఆగస్టు 13 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను అద్భుతమైన పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుమేరకు నిర్వహిస్తున్న స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం నారాయణఖేడ్ తహాశీల్ మైదానంలో తిరంగా ర్యాలీని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపారని అన్నారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత పండుగులా జరుపుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. తహాశీ ల్ మైదానంలో తిరంగా ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీలో ఆయా శాఖల అధి కారులు, ప్రజాప్రతినిధులు, ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొని రాజీవ్‌గాంధీ చౌరస్తా మీదుగా, బసవేశ్వర చౌక్, శివాజీచౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అంబాదాస్ రాజేశ్వర్, తహాశీల్దార్ దశరత్‌సింగ్, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, మున్సిపాల్ కమిషనర్ మల్లారెడ్డి, ఖేడ్ సి.ఐ. రామకృష్ణారెడ్డి, ఎస్.ఐ. వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కళింగ కృష్ణకుమార్, ఆయా శాఖల అధికారులు, జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, ఎంపీపీ తనయుడు రమేష్‌చౌహన్, అభిషేక్‌శెట్కార్, మున్సిపల్ కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 175 మీటర్ల జాతీయ జండా ప్రదర్శన



పట్టణ వీధుల్లో జాతీయ జెండాను ప్రదర్శిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 13,ప్రభాతవార్త:** ఎందరో మహానుభావుల అమరుల త్యాగ ఫలమే మనకు స్వాతంత్ర్యం వచ్చిందని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం చిన్నశంకరంపేట పట్టణంలో వజ్రోత్సవాలలో భాగంగా 175మీటర్ల జాతీయ జండా ప్రదర్శనలో ఆమె పాల్గొని మా ట్లాడారు. వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని, ప్రతి ఇంటిపై జాతియ జండాని ఎగరవేయాలని సూచించారు. జాతియజండా ప్రదర్శనలో అవాంచనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక ఎస్ఐ సుభాష్‌గౌడ్ తన సిబ్బందితో కలిసి బందోబస్థు ఏర్పాటు చేశారు. పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోదుల వేశాదరనలో ఆకట్టుకున్నారు. అనంతరం స్థానిక బస్టాండు వద్ద జాతీయ గీతాను ఆలపించి బెలున్లను ఎగరవేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేఅధికారి విజయశేఖర్ రెడ్డి, ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ఎంపీవో గిరిదర్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, పట్టణ సర్పంచ్ రాజిరెడ్డి, వివిధ పార్టీల కార్యకర్తలు, ప్రజాత్రినిదులు, యువతి, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### సదాశివపేటలో..




75అడుగుల జాతీయ జెండాతో ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం

**సదాశివపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త:** సదాశివపేట పట్టణంలోని ఉజ్వల జూనియర్ కళాశాలలో విద్యార్థులు శనివారం స్వాతంత్ర్య వారోత్సవాల్లో భాగంగా 75 అడుగుల భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింతప్రభాకర్, జహీరాబాద్ శాసనస భ్యులు మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్‌లు సంయుక్తంగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీని పట్టణ పురవీధుల్లో విద్యార్థులు చేసిన జాతీయ నినాదాలు చేస్తూ వారిలో ఉండే దేశభక్తిని చాటుకు న్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింతప్రభాకర్ మాట్లాడుతూ ఇలాంటి ర్యాలీలు విద్యార్థుల్లో జాతీయత భావాన్ని, దేశం పట్ల వారికి ఉన్న భక్తిని చాటుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతగోపాల్, కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, మున్సిపల్ కమీషనర్ కృష్ణారెడ్డి, పట్టణ సిఐ నవీన్‌కుమార్, ఎస్ఐలు సుదర్శన్, నాగలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డైరెక్టర్లు వెంకటేశం, రఘువర్ధన్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, లెక్చరర్లు సునిత, వరలక్ష్మి, ప్రసన్న, అనురాధ, నరేష్, శంకరయ్య, నరేందర్‌రెడ్డి, నర్సిములు, రాజు, శ్రీకాంత్, 600ల మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో గజ్వేల్ విద్యార్థుల ప్రతిభ

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** ఇటీవల మేడ్చల్ జిల్లాలో నిర్వహించిన నేషనల్ కరాటే టోర్నమెంట్‌లో గజ్వేల్‌కి చెందిన 16 మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొన్న కరాటే విద్యార్థులు గోల్డ్ మెడల్, సిల్వర్, బ్రౌన్ బహుమ తులను గెలుచుకున్నారు. టోర్నమెంట్‌లో బహుమతులు గెలుచు కున్న కరాటే విద్యార్థులను జహంగీర్, టోర్నమెంట్ అర్గనైజర్ సాయి, కోచ్ డి.కృష్ణలు అభినందించారు. భవిష్యత్‌లో కరాటే విద్యార్థులు మరిన్ని బహుమతులు అందుకోవాలని అకాంక్షించారు.

# ఘనంగా స్వాతంత్ర్య వజ్రోత్సవాల ర్యాలీ

### పాల్గొన్న మంత్రి హరీష్‌రావు, జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు,నాయకులు



జెండా ఊపీ ఫ్రీడమ్ ర్యాలీని ప్రారంభిస్తున్న మంత్రి హరీష్ రావు, హాజరైన జిల్లా కలెక్టర్ శరత్

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 13, ప్రభాతవార్త:** ఆజాదీకా అమృత్ మహోత్సవ్ 75 వసంతాల స్వాతంత్ర్య భారత్ వజ్రోత్సవాలలో భాగంగా ఫ్రీడమ్ ర్యాలీని ప్రారంభించిన మంత్రి తన్నీరు హరీష్ రావ్ ఫ్రీడమ్ ర్యాలీకి హాజరైన జిల్లా కలెక్టర్, జిల్లా ప్రజాప్రతినిధులు, వివిధ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సంగారెడ్డి పట్టణ ప్రజలు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ఫ్రీడమ్ ర్యాలీలో భాగంగా శనివారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నుండి సాగిన ర్యాలీలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీస్ అధికారులు సిబ్బంది మోటర్ సైకిళ్ళపై, ఎన్‌సిసి విద్యార్థులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, 750 మీటర్ల మువ్వన్నెల జాతీయ జెండాను మోస్తూ, భారత్ మాతాకీ జై... వందేమాతరం... జైహింద్... అంటూ హర్షద్వానాలు చేసుకుంటూ ర్యాలీ కొనసాగింది. ఇదే విధంగా ఆగష్టు 16వ తేదీన ఉదయం 11 గంటలకు జరిగే సామూహికంగా జాతీయ గీతాలపన కార్యక్రమంలో ప్రజలు ప్రతి గ్రామ గ్రామాన, పట్టణ ప్రధాన కూడళ్లలో, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సామూహికంగా ఏకకాలంలో జాతీయ గీతాలపన చేసి తమ దేశ భక్తిని చాటాలని సూచించారు. అందరూ తప్పకుండా ఈ మహోన్నత కార్యక్రమాన్ని పంచుకోవాలని, దేశ సమైఖ్యతను తెలియజేసే ఇటువంటి సందర్భంలో అందరూ ముందుండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఎస్పీ రమణ కుమార్ తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు, యువతలో జాతీయ భావాలు, భారత జాతీయ పతాక ప్రాధాన్యత, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు తెలుసుకుంటారన్నా రని అన్నారు.

75వ స్వాంతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు శనివారం సంగారెడ్డిలో నిర్వహించిన ఫ్రీడమ్ ర్యాలీలో ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుతో కలిసి ర్యాలీలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్‌రావులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, ఎంపీలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, బిబి పాటీల్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్, జహీరాబాద్ మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్పా తదితరులు పాల్గొన్నారు.

### సిద్దిపేట జిల్లాలో..

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** భారత స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు నుంచి డిగ్రీ కళాశాల మైదానం వరకు జిల్లా అధికార యంత్రాంగం శనివారం ఫ్రీడమ్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ర్యాలీలో ప్రత్యేకంగా 300 మీటర్ల పొడవైన జాతీయ జెండాను ప్రదర్శించారు. దేశభక్తి నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తు దేశభక్తి నినాదాలు చేస్తూ దేశభక్తి పాటలను పాడుతూ పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం జాతీయ జెండా రంగులతో కూడిన బెలూన్లను గాలిలో వదిలారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో భారీ జన సా ంద్రతతో స్వాతంత్ర స్ఫూర్తి కనిపించేలా ఫ్రీడం ర్యాలీని విజయవంతంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈనెల 14న సాయంత్రం కోమటిచెరువు నెక్లెస్ రోడ్డులో పెద్దయెత్తున సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సాంస్కృతిక కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సీపీ ఎన్.శ్వేత మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొని దేశభక్తిని ప్రదర్శించారని తెలిపారు. కార ్యక్రమంలో మున్సిపల్ చైర ్మన్ కడవెర్గు మంజులరాజనర్సు తదితరులు మాట్లాడా రు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముజామి ల్‌ఖాన్,, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, కౌన్సిల ర్లు, ఎన్ఎస్ఎస్, ఎన్సీపి వాలంటరీలు, విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, సీపీ, తదితరులు

## మహాత్మా గాంధీ స్ఫూర్తితో
# ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి

### మాజీ డిప్యూటీ సిఎం దామోదర రాజనర్సింహ

**అల్లాదుర్గం ఆగస్టు 13 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ చేసిన పోరాట స్ఫూర్తిని తీసుకోని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శనివారం అల్లాదుర్గం మండల పరిధిలోని గడి పెద్దపూర్ గ్రామం వద్ద బస్వవేశ్వరుని విగ్రహానికి పూల మాలలు వేసి చిల్వేర్ గ్రామం నుండి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ పిలుపులో భాగంగా ప్రజలందరిలో దేశ భక్తిభావం పెంపొందేందుకుగాను స్వాతంత్ర్య భాతర వజ్రోత్సవాలను పురస్కరించుకోని నియోజక వర్గంలో పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. దామోదర రాజనర్సింహ పాదయాత్రలో కార్యకర్తలు కధం తొక్కుతూ ముందుకు సాగాలన్నారు. భారత్‌మాతకీ జై, మహాత్మాగాంధీకీ జై అంటూ నినాదాలు చేస్తూ జాతీయ జెండాలను పట్టుకొని యువకులు భారీ సంఖ్యలో పాదయాత్ర అల్లాదుర్గం బస్టాండ్ వద్దకు చేరింది. అక్కడే ఉన్న గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. గ్రామంలోని ఆయా వీధుల గుండా తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు. అల్లాదుర్గం స్వాతంత్ర్యన సమరయోధుడు మజ్జిగ ఈశ్వరయ్యకు పూల మాల శాలువలతో ఘనంగా సన్మానించారు. భారత దేశ విముక్తి కోసం బ్రిటీష్ వారిని ఎదురించి స్వాతంత్ర్యాన్ని సాధించి 75 ఏళ్లు పూర్తి కావస్తున్నా దేశంలోనే ప్రతి ఒక్కరు స్వాతంత్ర్య స్ఫూర్తిగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. నాటి నిరంకుశ పాలనకు వ్యతి రేకంగా మహాత్మా గాంధీ పోరాటం ఫలితంగానే స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమాల చరిత్రలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, సీనియర్ నాయకులు దాకూరి శంకర్, అప్పాజి పల్లి శ్రీనివాస్, చిల్వేర్ కిరణ్‌కుమార్, అంజాగౌడ్ బోయిని గోపాల్, గడి పెద్దపూర్ విఠల్‌రెడ్డి, సీతానగర్ బేతయ్య, బసన్నగారి బాలకిషన్, బలరాం, సాయిబాబా, వై సదానందం, కర్రెళ్ల బేతయ్య, కుర్మ మహేష్, పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



అల్లాదుర్గంలో పాదయాత్ర చేస్తున్న దృశ్యం

# స్వాతంత్ర్య స్ఫూర్తిని అందరికీ తెలియజేయాలి

### మంత్రి తన్నీరు హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** స్వాతంత్ర్య స్ఫూర్తి అందరికీ తెలియజేయడంతో పాటు వాడవాడలా వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సూచించారు.శనివారం జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ, మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజ నర్సు, కౌన్సిలర్లు, ఎంపిపిలు, జడ్పీటిసిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కో-అపరేటివ్ చైర్మన్లు, డైరెక్టర్లు, అత్మకమిటీ, ఇతర ప్రజాప్రతినిధులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. ఈనెల 14న జిల్లా కేంద్రంలోని కోమటిచెరువు నెక్లెస్ రోడ్డులో స్వాతంత్ర్య వజ్రోవత్స వేడుకలను పురస్కరించుకుని అదు ్భతమైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నెక్లెస్ రోడ్డుపై 15నిమిషాలు పెద్ద యెత్తున బాణాసంచా పేల్చి సంబురాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. లేజర్ షో నిర్వహించడంతో పాటు నెక్లెస్ రోడ్డును ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రముఖ డ్యాన్సర్ వైష్ణవి విగ్నేష్, సాకేత్ గ్రూప్ ప్రముఖ గాయకులు, సినీ నటుడు డిజె టిల్లు, జానపద గాయకురాలు కనకవ్వ రానున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ తమ కుటుంబ సభ్యులతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. 15న స్వాతం త్ర్య దినోత్సవ వేడుకను పురస్కరించుకుని అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు.16న ఉదయం 11.30కి ఎక్కడి వారు అక్కడే 58 సెకన్లు పాటు సామూహిక గీతాలాపన చేపట్టాలన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో హరిత హారంలో భాగంగా విరివిగా మొక్కలు నాటాలన్నారు. హరిత హారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.

# అంగరంగ వైభవంగా జాతీయ పతాక ర్యాలీ

### 250 అడుగుల జాతీయ పతాకం ప్రదర్శన

**పటాన్‌చెరు/రామచంద్రాపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య భారత్ వజ్రోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు పటాన్‌చెరు నియోజకవర్గం వ్యాప్తంగా ద్విసప్తహ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మైత్రీ స్టేడియం వరకు భారీ జాతీయ పతాక ర్యాలీనీ నిర్వహించారు. వేలాది మంది పాఠశాలల, కళాశాలల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది జాతీయ పతకాలు చేత బూని భారత్ మాతాకీ జై... జై జవాన్ జై కిసాన్... అంటూ మహనీయుల త్యాగాలను స్మరిస్తూ 250 అడుగుల జాతీయ పతాకంతో జాతీయ రహదారిపై నిర్వహించిన ర్యాలీ ప్రతి ఒక్కరితో జాతీయ భావాన్ని పెంపొందించింది. అనంతరం మైత్రీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య భారత 75వ వజ్రోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహిస్తున్న కర్యాక్రమాలు అభినందనీయమన్నారు. ఇందులో భాగంగా స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ, నాటి ఉద్యమ ఘట్టాలను నేటి తరాలకు తెలియజేస్తూ కార్యక్రమాలను నిర్వహించడం సంతోషకరమంగా ఉందన్నారు. జాతీయ పతాక ఫ్రీడం ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధుఆదర్శ్‌రెడ్డి, పుష్పనగేష్, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్‌రెడ్డి, ఎంపీపీ సుష్మాశ్రీ వేణుగోపాల్‌రెడ్డి, డీఎస్పీ భీమ్‌రెడ్డి, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ బాలయ్య, గూడెం మధుసూదన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, వివిధ శాఖల అధికారులు, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి



ఫ్రీడం ర్యాలీని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది

## గజ్వేల్‌లో భారీగా తిరంగ్ ఫ్రీడం ర్యాలీ

**గజ్వేల్, ఆగస్టు 13 (ప్రభాతవార్త):** 75వ భారత వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం గజ్వేల్ పట్టణంలో కనివిని ఎరుగని రీతిలో భారీగా తిరంగ్ ఫ్రీడం ర్యాలీని నిర్వహించగా ఈ ర్యాలీని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎసిపి మడత రమేష్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో సుమారు 2వేల మంది విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. 155 మీటర్ల భారీ జాతీయ పతాకంతో విద్యార్థులు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయం నుండి కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహం మీదుగా ఇందిరాపార్కు చౌరస్తా వరకు భారీ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అసమతలులేని సమాజం నిర్మాణం కోసం యువత ముందుండాలని, రేపటి తరాలకు స్ఫూర్తిగా ఫ్రీడం ర్యాలీ నిర్వహించామన్నారు. స్వతంత్రం రావడానికి ఎందరో స్వతంత్ర సమరయోధులు కష్టపడి ప్రాణత్యాగం చేశారని, వారిని స్మరించుకుంటూ చిన్నవారి నుండి పెద్దల వరకు ఫ్రీడం ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఈ సహస్రాభివృద్ధి వజ్రోత్సవ వేడుకలను నిర్వహించి దేశభక్తిని పెంపొందించేవిధంగా కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం సిఎం కెసిఆర్ 14 సంవత్సరాలు ఉద్యమం చేశారని రాష్ట్రం ఏర్పాటుతో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు పోరాటం చేశారని, మహాత్మగాంధీ, నెహ్రూ, సుభాష్‌చంద్రబోస్, వల్లభాయ్‌పటేల్, బాలగంగాధర్‌తిలక్, భగత్‌సింగ్, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఎందరో దేశభక్తులు తమ ప్రాణాలను వదిలి, బ్రిటీష్ తూటాలకు అడ్డుగా నిలబడి మనకు స్వాతంత్ర్యం తేవడంలో కీలక పాత్ర పోషించారన్నారు. అనంతరం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి మాట్లాడుతూ స్వతంత్రం రావడానికి ఎందరో స్వతంత్ర సమరయోధులు కష్టపడి ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో ఫ్రీడం ర్యాలీ నిర్వహించామని, ఫ్రీడం ర్యాలీని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్క ప్రజాప్రతినిధులను, విద్యార్థులను, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ జిల్లా కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ విద్యాధర్, వైస్‌చైర్మన్ జకియొద్దీన్, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, ఎంఈఓ సునీత, కౌన్సిలర్లు రజితగౌడ్, బాలమణి, శిరీష, శ్యామల, మర్కంటి వరలక్ష్మి, పంబాల అర్చన, రహీం, ఉప్పల మెట్టయ్య, భాగ్యలక్ష్మి, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, టిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు గడియారం స్వామిచారి తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

## అహింస పోరాటంతోనే దేశానికి స్వాతంత్ర్యం

### ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ అర్బన్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** మహనీయుల అహింసా మార్గం పోరాటం వలన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పురస్కరించుకున్న సందర్భంగా శనివారం నాడు మున్సిపల్ కార్యాలయం నుండి టుకె ఫ్రీడంరన్ జూనియర్ కళాశాల వరకు దేశభక్తి చాటేలా జాతీయ పథకాలతో ప్రజాప్రతినిధులు, అధికారులు, పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులు పెద్ద ఎత్తున భారీ ర్యాలీగా జూనియర్ కళాశాల వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో పుట్టడం ఎంతో గర్వాకారణం అని, ప్రతీ ఒక్కరు దేశానికి రుణం తీర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పెద్దఎత్తున విద్యార్థులు రావడం చాలా సంతోషదాయక మని అన్నారు. నేటి విద్యార్థులే దేశానికి భవిష్యత్తు అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మెదక్ డిఎస్పీ సైదులు, మున్సిపల్ కమీసనర్ శ్రీహరి, మెదక్ డీఈఓ రమేష్, కౌన్సిలర్లు పట్టణ సిఐ మధు, అధికారులు పాల్గొన్నారు.

## ఆజాదికి గౌరవ పాదయాత్ర చేసిన కాంగ్రెస్



ఆజాదికి గౌరవ పాదయాత్ర నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కొల్చారం, ఆగస్టు 13, ప్రభాతవార్త:** టిపిసిసి ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ నాయకులు ఆజాదికి గౌరవ్ పాదయాత్ర నిర్వహించారు. మండలంలోని దుంపలకుంట చౌరస్తా నుంచి జాతీయ జండాను ఊపి మెదక్ సంగారెడ్డి ప్రధానరహదారి గుండా పాదయాత్రను ప్రారంభించారు. రంగంపేట, సంగాయిపేట, చిన్న ఘనపూర్ గ్రామాల మీదుగా పొత్తంశెట్టిపల్లి చౌరస్తా వరకు పాదయాత్ర సాగింది. అంతకు ముందు రంగంపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, నాయకులు సోమన్నగారి లక్ష్మీ రవీందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు నగులగారి మల్లేశంగౌడ్, నర్సాపూర్ ఎంపిపి జ్యోతి సురేష్‌నాయక్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, మల్లేష్‌యాదవ్, గోవర్దన్, మధుసూదన్‌రెడ్డి, గొండ కృష్ణ, అక్రమ్, గోవర్దన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే ప్రజల మనుగణ సాధ్యం

### -ఆజాదికి గౌరవ యాత్రలో టిపిసిసి నాయకులు

**కొల్చారం, ఆగస్టు 13, ప్రభాతవార్త:** పేద, మధ్యతరగతి ప్రజలు మనుగడ సాగాలంటే కేంద్ర, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. టిపిసిసి ఆదేశాల మేరకు శనివారం మండలంలోని చిన్న ఘనపూర్ గ్రామంలో ఆజాదికి గౌరవ్ పాదయాత్రను కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు సోమన్నగారి రవీందర్‌రెడ్డి, టిపిసిసి అధికారప్రతినిధి రెడ్డిపల్లి ఆంనేయులు గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ, రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వాలను వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ది చెబుతూ ఇళ్లకు పరిమితం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు పుల్లబోయిన మల్లేష్, పుల్లబోయిన దుర్గేష్ పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో వజ్రోత్సవ ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితరులు

**నర్సాపూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** 75 వ స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా నర్సాపూర్ మున్సిపాలిటీ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి, ఆర్డీఓ వెంకటఉపేందర్‌రెడ్డి, తూప్రాన్ డిఎస్పీ యాదగిరిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, కమిషనర్ చాముండేశ్వరి, సిఐ షేక్‌లాల్‌మధార్, ఎస్ఐ గంగరాజు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ర్యాలీ నర్సాపూర్‌లోని గాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభించారు. ర్యాలీలో గాంధీ విగ్రహం నుంచి బస్టాండ్ రోడ్డు మీదుగా స్థానిక చౌరస్తా వరకు సాగింది. వందేమాతరం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అశోక్‌గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, నాయకులు జి.వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ రాంచందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

**కొత్తపల్లిలో...**



కొత్తపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**పాపన్నపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త:** వజ్రోత్సవాలలో భాగంగా సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జగన్నాథం ఆధ్వర్యంలో శనివారం కొత్తపల్లిలో ఫ్రీడం ర్యాలీని నిర్వహించారు. గ్రామ పంచాయతీ నుంచి మెదక్-బొడ్మట్‌పల్లి ప్రధాన రహదారి వరకు మహిళలు, విద్యార్థులు, యువకులు, నాయకులు భారీ సంఖ్యలో ర్యాలోలో పాల్గొన్నారు. జాతీయ జండాలను చేబూని జాతీయ సమైఖ్యతను చాటారు. గ్రామంలో దేశభక్తి గీతాలతో డీజే సౌండ్‌తో పురవీధుల మార్మోగాయి. కార్యక్రమంలో వార్డు సభ్యులు, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**నర్సాపూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామంలోని శ్రీజలాంజనేయస్వామికి శ్రావణమాస పూజలు, సామూహిక సత్యనారాయణ వ్రతాలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి ఆధ్వర్యంలో శ్రీజలహనుమాన్ ఆలయంలో నిర్వహించారు. పూజారులు రాధాకృష్ణశర్మతోపాటు రాజు, శివ పంతుల అధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. శ్రీ జలాంజనేయస్వామికి పూజలతో పాటు పంచామృతాభిషేకం, చందనలేపనం, సామూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం వితరణ గావించారు.



బెజ్జంకిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



చిన్నకోడూరులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం




ములుగులో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు,విద్యార్థులు

# మహనీయుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

**ములుగు, ఆగస్టు 13 (ప్రభాతవార్త):**
మండలంలోని అన్ని గ్రామాల్లో ఈనెల 22 వరకు తిరంగ జెండాలతో వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని ఎస్ఐ రంగ కృష్ణ అన్నారు. 75వ స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా తిరంగా ఫ్రీడం భారీ ర్యాలీలో శనివారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులతో కలిసి వారి వారి గ్రామాల్లో ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు. ములుగు గురుకుల పాఠశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ప్లకార్డులు పట్టుకొని తిరంగా జెండాలతో స్వతంత్ర నినాదాలు చేస్తూ ఎస్ఐ రంగ కృష్ణ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, తెరాస రాష్ట్ర యూత్‌వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా, తెరాస సీనియర్ నాయకులు అర్జున్‌గౌడ్, అంజన్‌గౌడ్, ఎంపిడిఓ వెంకటేశ్వర్‌రెడ్డి, విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**వజ్రోత్సవ ర్యాలీ...**

**మర్కుక్, ఆగస్టు 13 (ప్రభాతవార్త):**
వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం మర్కుక్‌లో ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, మండల ప్రత్యేకాధికారి కౌసల్యాదేవి, ఎంపిడిఓ ప్రవీణ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలు చేతపట్టి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, గ్రామస్తులు, మహిళలు పెద్దఎత్తున పురవీధులగుండా జైభారత్ జైజైభారత్ అనే నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22 వరకు వజ్రోత్సవ వేడుకలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి చైతన్య శంకర్‌రెడ్డి, ఎంపిఓ రాజలింగం, ఆర్ఐలు బాలకృష్ణ మూర్తి, నర్సింలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, నాయకులు సుధాకర్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ బాల్‌రాజు, సదానందం, వార్డు సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా వుండగా ఎర్రవల్లిలో సర్పంచ్ భాగ్యబిక్షపతి ఆధ్వర్యంలో విద్యార్థులతో 75 ఆకారంతో కూర్చొని జాతీయ సమైక్యతను, దేశభక్తిని చాటారు. అలాగే గణేష్‌పల్లి, అంగడికిష్టాపూర్, చేబర్తి, నర్సన్నపేట, పాతూరు, పాములపర్తి, వర్ధరాజ్‌పూర్ పలు గ్రామాల్లో వజ్రోత్సవ వేడుకల ర్యాలీలు నిర్వహించారు.

**బెజ్జంకిలో...**

**బెజ్జంకి, ఆగస్టు 13, ప్రభాతవార్త :**
ఎంతో మంది మహనీయుల జీవితాల త్యాగాల ఫలితమే దేశ స్వాతంత్ర్యం అని ఎంపిడిఓ దమ్మని రాము అన్నారు. 75వ సంవత్సరాల స్వాతంత్ర్య వజ్రత్సవాలను పురస్కరించుకుని శనివారం మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వరకు జాతీయ సమైక్యత ర్యాలీని నిర్వహించగా ఎంపిపి లింగాల నిర్మల, సర్పంచ్ ధ్యానపల్లి మంజుల పాల్గొన్ని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పాఠశాల మైదానంలో యువకులకు క్రీడా పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయప్రకాశ్‌రావు, ఎంఈఓ పావని, ఎంపిటిసి శారద, కో-అప్షన్ సభ్యులు పాకాల మహిపాల్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, టిఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్, తిరుపతి, శ్రీనివాస్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

**చిన్నకోడూరులో...**

**చిన్నకోడూరు, అగస్టు 13, ప్రభాతవార్త:**
స్వాతంత్ర సాధన కోసం ఎందరో మహనీయులు పోరాడిన చరిత్ర అందరికీ అదర్శప్రాయమని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కామిని శ్రీనివాస్ అన్నారు. శనివారం 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేడుకల సందర్భంగా చిన్నకోడూరు అంబేద్కర్ విగ్రహం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ గ్రామాన జాతీయ జెండాల బెలూన్లను ఎగురవేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపిడిఓ శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కామిని ఉమేష్‌చంద్ర, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, ఎంపిటిసి పానుగంటి శారదరమేష్, ఎంపివో మహిపాల్, ఎస్ఐ శివానందం, సీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది పర్శరాములు, శ్రీహరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మర్కుక్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజా ప్రతినిధులు, ప్రజలు

**రసూలాబాద్‌లో...**

**కొమురవెల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని రసూలాబాద్ గ్రామంలో సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి అధ్వర్యంలో 75వ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా శనివారం గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులతో జాతీయ జెండాలు పట్టుకుని జెండా రంగులతో ఉన్న బెలూన్లను ఎగరవేస్తూ ర్యాలీ తీశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాయిత రాజేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కిరణ్, వార్డు సభ్యులు రాములు, అంగన్‌వాడీ టీచర్ భారతి, లావణ్య, ముత్తయ్య, బాల్‌నర్సయ్య, సత్తయ్య, నరేష్, ఎర్రోళ్ల రాజు, అన్నెబోయిన రాజు, సంతోష్ పాల్గొన్నారు.

**వర్గల్‌లో...**

**వర్గల్, ఆగస్టు 13 (ప్రభాతవార్త):**
వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం వర్గల్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులు,నాయకులు ఫ్రీడం ర్యాలీని ఘనంగా నిర్వహించారు. దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న 75వ వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతరమేష్‌గౌడ్, వైస్ ఎంపిపి కడపల బాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఫ్రీడం ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు నాగరాజు, గ్రామ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, ఎంపిడిఓ మేరీ స్వర్ణకుమారి, వైద్యురాలు హరిత, తహసీల్దార్ సతీష్‌తో పాటు గ్రామ నాయకులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

**మల్లారెడ్డిపల్లిలో...**

వర్గల్ మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో వజ్రోత్సవాల్లో భాగంగా ఉపసర్పంచ్ జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి శనివారం ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఫ్రీడం ర్యాలీలో పాల్గొని దేశ అభిమానాన్ని చాటినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ అంబిక, విలేజ్ పోలీస్ ఆఫీసర్ రాణి, వార్డుమెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న విఆర్‌ఎలు

## మోకాళ్లపై కూర్చొని విఆర్‌ఎల వినూత్న నిరసన

**బెజ్జంకి/చిన్నకోడూరు, అగస్టు 13, ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని విఆర్‌ఎలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారంతో 20వ రోజుకు చేరుకుంది. తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించే ప్రసక్తి లేదన్నారు. కార్యక్రమంలో మండల పరిధిలోని విఆర్‌ఎలు పాల్గొన్నారు.

**చిన్నకోడూరులో...**



చిన్నకోడూరులో నిరవధిక సమ్మెలో పాల్గొన్న విఆర్‌ఎలు

చిన్నకోడూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాయలం ఎదుట చేపట్టిన విఆర్ఎల నిరవధిక సమ్మె శనివారంతో 20వ రోజుకు చేరుకుంది. సిఎం కెసిఆర్ విఆర్ఎలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. విఆర్ఎలకే పే స్కేల్ అమలు చేయడంతో పాటు అర్హులకు పదోన్నతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో విఆర్ఎలు తదితరులు పాల్గొన్నారు.

## ఆజాది కా అమృత్ మహోత్సవ్

**వర్గల్, ఆగస్టు 13 (ప్రభాతవార్త):** ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా వర్గల్ మండలం గౌరారం గ్రామంలో హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమాన్ని శనివారం బిజెవైఎం జిల్లా కార్యవర్గసభ్యుడు మతం మహిపాల్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి ఇంటికి జాతీయ జెండాను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఆగస్టు 13 నుంచి 15వ తేదీవరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగుర వేసి దేశభక్తిని చాటాలన్నారు. కార్యక్రమంలో ఎన్నెల్లి రాజు, కర్ణాకర్, ఎన్నెల్లి రాములు, అజయ్, మున్నా, ఎన్నెల్లి ముత్తయ్య, శివ, సాకేత్, యోక్షిత్, రాకేష్, యువకులు పాల్గొన్నారు.

## విశ్వవ్యాప్తి దైవశక్తికి ప్రతిరూపాలే పుణ్యక్షేత్రాలు

**వర్గల్, ఆగస్టు 13 (ప్రభాతవార్త):**
కంచి పీఠాధిపతి శ్రీ విజయేంద్రసరస్వతి స్వామివారి ఆశీస్సులు, శ్రీ విద్యాసరస్వతీ అమ్మవారి సంపూర్ణ అనుగ్రహంతో వర్గల్ క్షేత్ర సముదాయం శంభుగిరి పర్వతశ్రేణి వద్ద కంచి పీఠానికి అనుబంధంగా మరో సర్వజ్ఞ పీఠం వెలుస్తుండడం చారిత్రాత్మకమని, దీంతో ఈ ప్రాంతం అత్యంత ప్రధాన ప్రాధాన్యాత కలిగిన ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధికెక్కబోతుందని శ్రీ సంతాన మల్లికార్జునస్వామి ఆలయ వ్యవస్థాపకులు, ఆధ్యాత్మిక సంపన్నులు బ్రహ్మశ్రీ డాక్టర్ చెప్పెల హరినాథశర్మ పేర్కొన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా వర్గల్ శ్రీవిద్యాధరి క్షేత్రం వద్ద ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు కంచి పీఠం నిర్మాణానికి శిలాణ్యాసం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వవ్యాప్తమైన దైవ శక్తికి దేవాలయాలు, పుణ్యక్షేత్రాలు ప్రతిరూపంగా నిలుస్తున్నట్లు స్పష్టం చేశారు. పురాతనకాలంలోనే సర్వజ్ఞ పీఠానికి అధిపతి అయిన ఆదిశంకరుడు నాలుగు దిశల నాలుగు పీఠాలు ప్రతిష్ఠింపజేసినట్లు తెలిపారు. అయితే కంచి పీఠానికి ఆదిశంకరుడు అధిపతిగా ఉంటూ న్యాయం, ధర్మం బోధించినట్లు చెప్పారు. కంచి కామాక్షి ప్రతిరూపంగా వర్గల్ శ్రీ విద్యాసరస్వతీ అమ్మవారు మోక్ష దేవతగా ప్రసిద్ధికెక్కుతున్నట్లు పేర్కొన్నారు. ఆదిశంకరుని దివ్యమైన ఆశీస్సులు గొప్ప సంకల్పసిద్ధితోనే కంచి పీఠం నిర్మాణానికి వర్గల్ క్షేత్రం పురుడుపోసుకుందని అన్నారు. ముఖ్యంగా కంచి పీఠాధిపతి శ్రీ విజయేంద్రసరస్వతి ఆజ్ఞతో నిర్మాణానికి శ్రీకారం చుట్టిన చైర్మన్ చంద్రశేఖరశర్మసిద్ధాంతి అమ్మవారి ప్రతిరూపంగా నిలిచినట్లు తెలిపారు. కాగా కంచి పీఠాధిపతి శ్రీ విజయేంద్రసరస్వతి చాతుర్మాస్య దీక్షలో భాగంగా వర్గల్ క్షేత్రం కేంద్రంగా ధర్మ బోధన చేసేందుకు నిర్ణయించడం శుభపరిణామమని అన్నారు. అంతేకాకుండా ప్రపంచానికి వేద విద్యను పంచుతున్న శారద స్మార్థ వైదిక పాఠశాల ఈ ప్రాంతంలోనే నిర్మాణం జరుగుతుండడం దైవ సంపన్నులు, మహాస్వామీజీల విడిదికి ఈ ప్రాంతం అనువుగా మారనున్నట్లు చెప్పారు. మహా యజ్ఞంలో భాగస్వాములు అవుతున్న ప్రతి ఒక్కరూ పూర్వజన్మ సుకృతంగా భావించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళిగుప్త, జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతరమేష్‌గౌడ్, వర్గల్ గ్రామ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, ఆగస్టు 13 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన బక్కల యాదయ్య కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, ఎంపిటిసి మండల ఫోరం అధ్యక్షుడు కృష్ణయాదవ్‌లు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వీరితో పాటు సర్పంచ్ గాయత్రిబాల్‌నర్సయ్య, ఏఎంసి డైరెక్టర్ పత్తి బాబు, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మహేష్, నాయకులు మేర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మండల స్థాయి కబడ్డీలో మొదటి స్థానంలో నిలిచిన లకుడారం జట్టు

## కబడ్డీలో గెలుపొందిన లకుడారం జట్టు

**కొండపాక, ఆగస్టు 13, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య భారత 75వ వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం మండల స్థాయిలో నిర్వహించిన కబడ్డీలో లకుడారం మొదటి స్థానంలో నిలువగా, రెండవ స్థానంలో కొండపాక నిలిచింది. ఆదేవిధంగా కోకోలో కొండపాక మొదటి స్థానంలో నిలవగా, రెండవ స్థానంలో దుద్దెడ నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. కాగా క్రీడల్లో దుద్దెడ, రవీంద్రనగర్ సర్పంచ్‌లు అరెపల్లి మహదేవ్, పాల్గొన్నారు. కార్యక్రమాల్లో ఎంపిపి సుగుణ, మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ పాలక వర్గం తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

**ములుగు, ఆగస్టు 13 (ప్రభాతవార్త):** పేద కుటుంబాలను ఆదుకోవాలనే సదుద్దేశంతో రోటరీక్లబ్ ఆఫ్ గజ్వేల్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని మెంబర్‌షిప్ చైర్మన్ హన్మంతరెడ్డి అన్నారు. శనివారం ములుగులోని కెఎంఆర్ గార్డెన్‌లో ఆర్‌సీ హైదరాబాద్ నార్త్ వారి సౌజన్యంతో రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు ఏనుగు బాపురెడ్డి ఆధ్వర్యంలో పేద మహిళలకు ఉచితంగా ఐదు కుట్టుమిషన్‌లు, 25 మంది బాలికలకు సైకిళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ కర్ణాకర్‌రెడ్డి, కోశాధికారి బాబు గౌడ్, నర్సింహ్మారెడ్డి, పూర్వ అధ్యక్షులు మురళీధర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, జగదీశ్వర్, రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ సభ్యులు పాల్గొన్నారు.

### హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**గజ్వేల్, ఆగస్టు 13 (ప్రభాతవార్త):** హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర యువజన నాయకుడు పూదరి నర్సింహగౌడ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. శనివారం జగదేవ్‌పూర్ నుండి ప్రారంభమై మర్కుక్ మండలం మీదుగా గౌరారం, గజ్వేల్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా నర్సింహగౌడ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆదేశాల మేరకు వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లు రాంరెడ్డి, వెంకటరమణ, దరం గురువారెడ్డి, కప్పర ప్రసాద్‌రావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పేర్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు, ఉప్పల మధుసూదన్, కోదండం శ్రీనివాస్‌రెడ్డి, బండారి మహేష్, శశిధర్‌రెడ్డి, రమేష్, బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

## దుర్గమ్మకు బోనాల మహోత్సవం

**వర్గల్, ఆగస్టు 13 (ప్రభాతవార్త):** మండలంలోని జబ్బాపూర్ గ్రామంలో గ్రామస్థులు శనివారం దుర్గమ్మకు బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు భారీఎత్తున బోనాలను డప్పుచప్పుళ్ళ మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించేలా చూడాలని అమ్మవారికి బోనాలు సమర్పించినట్లు తెలిపారు. ఇదిలా వుండగా రాఖీ పౌర్ణమికి వచ్చిన ఆడబిడ్డలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బివిఆర్ఐటి కళాశాలలో విద్యార్థుల భారీ ర్యాలీ

**నర్సాపూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకుని శనివారం నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో 500 మంది విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది జాతీయ జెండాలను పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం హరితహారం కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో మొక్కలను నాటారు. అంతేగాకుండా పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ దశరథరామయ్య, ఐటి హెచ్‌డిఓ భీమా, జనరల్ మేనేజర్ బాపిరాజు, ఏఓ అశోక్‌రెడ్డి, ఫ్యాకల్టీ తదితరులు పాల్గొన్నారు.



బివిఆర్ఐటి కళాశాల ఆవరణలో స్వతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు

# ఘనంగా 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాలు

**కొండపాక, ఆగస్టు 13, ప్రభాతవార్త :**
స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను పిఎం నరేంద్రమోడీ, సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు మనం ఘనంగా నిర్వహించుకుంటున్నామని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. శనివారం కుకునూరుపల్లిలో సర్పంచ్ జయంతినరేందర్, దుద్దెడలో సర్పంచ్ అరెపల్లి మహదేవ్, పాలక వర్గాల ఆధ్వర్యంలో నిర్వహించిన 75వ వజ్రోత్సవ వేడుకల్లో ఆయన అదనపు కలెక్టర్ ముజామిల్ ఖాన్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. ఈ నెల 8 నుండి 22 వరకు వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. గజ్వేల్ నియోజకవర్గంలో అన్ని మండలాల కంటే కుకునూరుపల్లి మండలం ముందుంటుందని చెప్పారు. గ్రామంలో చురుకుగా సాగుతున్న కార్యక్రమాలను చూసే సిఎం కెసిఆర్ మండల కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకున్నరని తెలిపారు. అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలను కుకునూరుపల్లిలో చురుకుగా సాగిస్తూ జిల్లాలోనే ముందంజలో నిలుస్తున్నారని అభినందించారు. సర్పంచ్ స్పందిస్తూ రైతువేదిక, పల్లె ప్రకృతి వనం నిర్మాణాలను అదనపు కలెక్టర్ సూచించిన విధంగా పనులు చేయడం వల్లే రాష్ట్ర, జిల్లాస్థాయిలో గుర్తింపు లభించిందన్నారు. అంతకు ముందు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, గ్రామస్థులు, యూత్ సభ్యులతో కలిసి 33 33 జాతీయ జెండాలతో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ప్రారంభంలో, ముగింపులో జాతీయ గీతలాపాన చేశారు.

కార్యక్రమంలో ఎంపిపి సుగుణ, డిపిఒ దేవకి దేవి, డిఎల్‌పిఓ వేదవతి, ఎంపిటిసి భూములు గౌడ్, మండల కో ఆప్షన్ మెంబర్ అజీ ముద్దీన్, ఎస్ఐ పుష్పరాజ్, ఉప సర్పంచ్ బాలాగౌడ్, నాయకులు రుషి, కాచం నవీన్, కోల సద్గుణ, రాజు, శ్రీధర్, నర్సింగరావు, చంటి, ఉప సర్పంచ్ ఆంజనేయులు, ఎంపిటిసి బాలాజీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు. కుకునూరుపల్లిలో సర్పంచ్ జయంతి నరేందర్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ ముజామిల్ ఖాన్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. దుద్దెడలో భారత రాజ్యాంగ నిర్మాణ డా॥ బిఆర్ అంబేద్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించారు.



దుద్దెడ గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



కుకునూరుపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి


కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

## కుప్పానగర్ గ్రామం నుండి కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

**ఝరాసంగం, ఆగస్టు 13, ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్రం వచ్చి 75సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఏఐసీసీ పిలుపు మేరకు వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి డాక్టర్ జెట్టి.గీతారెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఉదయం జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంగం మండలంలోని కుప్పానగర్ గ్రామం నుండి ఝరాసంగం మీదుగా తుమ్మన్‌పల్లి గ్రామం వరకు ఆజాద్ గౌరవ యాత్ర స్వాతంత్ర భాతర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా బాజా బజాంత్రీల మధ్య జాతీయ గీతాలు మ్రోగుతూ ఘనంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఆంగ్లేయులు పెట్టిన బాధల గురించి నేటి తరం యువతకు, ప్రజలకు వివరిస్తూ యాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపిపిలు అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, దేవదాస్, ప్రియాంక గుండారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు హన్మంత్‌రావుపాటిల్, శ్రీనివాస్‌రెడ్డి, రామలింగారెడ్డి, నర్సింహరెడ్డి, మహ్మద్ మక్సూద్, సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్‌శంకర్‌పాటిల్, ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ భీమయ్య, జడ్‌పిటిసి వినిల నరేష్, భాస్కర్‌రెడ్డి, సిద్దలింగయ్యస్వామి, సర్పంచ్‌లు నర్సింహరెడ్డి, సంగ్రామ్‌పాటిల్, రాజు, శేఖర్‌పాటిల్, శంకర్, మహేందర్, శకీల్ అడ్వకేట్, మహబూబ్, అక్బర్‌హుస్సెన్, జమీలోద్దిన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్‌గౌడ్, జాఫర్, మల్లికార్జున్‌రెడ్డి, మల్లారెడ్డి, శంకర్‌పాటిల్, తిరుపతిరెడ్డి, శుక్లవర్ధన్‌రెడ్డి, రాచప్ప, శంకర్, మాజీ సర్పంచ్ ముల్తాని, ఎన్ఎస్‌యుఐ హర్షవర్ధన్‌రెడ్డి, నాగిరెడ్డి, మల్లు, సతీష్, జహీర్, బబ్లు, పలువురు ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆజాదికా అమృత్ తిరంగా ర్యాలీ


ఆజాదికా అమృత్ తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** ఆజాదికా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో శనివారం తిరంగ యాత్ర ర్యాలీ నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పవన్ ముదిరాజన ఆధ్వర్యంలో సాగిన తిరంగా ర్యాలీలో బిజెవైఎం జాతీయ కార్యదర్శి కేరళ రాష్ట్రానికి చెందిన శ్యామ్‌రాజ్, జాతీయ కార్యవర్గ సభ్యురాలు బలబుల్ మిస్త్రీ (అండమాన్ నిఒబర్ దీవులు) ముఖ్య అతిథులుగా పాల్గొనగా ర్యాలీతో పాటు బైక్ ర్యాలీ సైతం నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి సంగారెడ్డి శాసన సభ ఇంచార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, బిజెవైఎం యువమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, యువ మోర్చ జిల్ల ఇంచార్జి సాయిరామ్ గౌడ్, నాయకులు మాణిక్‌రావు, రమేష్, మురళీదర్‌రెడ్డి, వాసు, నాగరాజు, రాజుగౌడ్, రాములు, శ్రీనివాస్, రాకేష్‌సింగ్, సందీప్, ఆదిత్య, సాయి, వినోద్, దేవేదరర్, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడిదలలో ఫ్రీడమ్ ర్యాలీ

**గుమ్మడిదల, ఆగస్టు 13, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల కేంద్రంలోని శనివారం రోజన స్థానిక ఎస్ఐ విజయకృష్ణ ఆధ్వర్యంలో ఫ్రీడం ర్యాలీ భారీ ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పిటీసీ కుమార్ గౌడ్, ఎంపీపీ సద్ది ప్రవీణ విజయ భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ చంద్రశేఖర్ లు పాల్గొన్నారు. మహిళా మండలి నాయకులు, స్థానిక నాయకులు, గ్రామస్తుల చేత జాతీయ పతాకం జెండాను పట్టుకొని ఊరేగింపుగా గుమ్మడిదల గ్రామ విధులలో భారీ ఎత్తున్న ఫ్రీడం ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో దేశమంతా ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఆనందం దాయకమని, భావితరాలకు ఒక చిరునామాలాగా చిరస్థాయిగా ఉండిపోతుందని అన్నారు. సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, తుడం శ్రీనివాస్, ఎంపీఓ దయాకర్, వార్డు సభ్యులు జైపాల్‌రెడ్డి, ఆకుల ఆంజనేయులు, ఆకు సత్యనారాయణ, రవీందర్‌రెడ్డి, కర్ణాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం సహాయ నిధి పేదలకు అండ

**నారాయణఖేడ్, ఆగస్టు 13 ప్రభాతవార్త:** సీఎం సహాయ నిధి పేదలకు ఎంతో అండగా ఉంటుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం. భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను ఆయా గ్రామాల చెందిన ఏడుగురు లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### స్వాతంత్ర్య వజ్రోత్సవ దూంధాంను విజయవంతం చేయాలి

**నారాయణఖేడ్, ఆగస్టు 13 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణంలో ఆదివారం రాజీవ్ గాంధీ చౌరాస్తలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో కార్యక్రమం దూందామ్ కార్యక్రమాన్ని జయవంతం చేయాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమం సాయంత్రం 5 గంటలకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి కోరారు.

### చికిత్స పొందుతూ డిఎస్పీ మృతి

**నారాయణఖేడ్, ఆగస్టు 13 ప్రభాతవార్త:** ఖేడ్ డీఎస్పీ శ్రీరామ్ గత నెల రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయన జూన్ నెలలో ఖేడ్‌కు డీఎస్పీగా బదిలీపై వచ్చారు. శనివారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వెల్‌నెస్ ఆసుపత్రిలో మృతి చెందారు. ఆయన మృతి పట్ల ఖేడ్ సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ వెంకట్‌రెడ్డిలు, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### ఎవ్రీహూమ్ హ్యాపీ ఆఫర్ విజేతలు

దాల్మియాసిమెంట్ (భారత్) లిమిటెడ్ ప్రముఖ భారతీయ సిమెంట్ దిగ్గజం దాల్మియా భారత్ లిమిటెడ్ అనుబంధ సంస్థ దాని అద్భుతమైన కొత్త దాల్మియా డిఎస్పీతో విని యోగదారులకు గృహాలను నిర్మించడం ఒక గొప్ప అనుభవాన్ని అందించింది. ఎవ్రీహోమ్ హ్యాపీఆఫర్ ఇది డీసీబీఎల్ ఉన్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణా అంతటా కస్టమర్‌ల నుంచి అద్భుతమైన స్పందనను పొందింది. పోటీలో ప్రవేశించిన బ్రాండ్ ఆఫర్‌లో అదృష్టవంతులైన కస్టమర్‌లు, గ్యారెంటీ రివార్డ్‌లతో పాటు మోటార్ సైకిళ్లు, స్మార్ట్ ఎల్ఈడీ టీవీలు ఇంకా మరిన్ని బంపర్ బహుమతులను గెలుచుకున్నట్లు డీసీబీఎల్ సౌత్ రీజినల్ డైరెక్టర్ సునీల్ అగర్వాల్ పేర్కొన్నారు.


ఎద్దుమైలారంలో ఫ్రీడమ్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


రాయికోడ్‌లో ఫ్రీడమ్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


పుల్కల్‌లో ఫ్రీడమ్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


చౌటకూరులో ఫ్రీడమ్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# సంగారెడ్డి జిల్లాలో ఘనంగా ఫ్రీడమ్ ర్యాలీ

**కంది, ఆగస్టు 13, ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర వజ్రోత్సవాలను పురష్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం ఫ్రీడం ర్యాలీని నిర్వహించారు. మండలంలోని ఎద్దుమైలారం గ్రామంలో గ్రామ సర్పంచ్ కాసాల మల్లారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో జాతీయ జండాలు చేతబూని భారత దేశానికి అనుకూలంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కె యాదగిరి, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు శ్రీనివాస్, మాణిక్యం, అరుణ, వరకుమార్, యాదగిరి, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

**బేగంపేట గ్రామంలో...**

స్వాతంత్ర్య దినోత్సవాలను పురష్కరించుకుని మండలంలో నవ బేగంపేటలో శనివారం గ్రామ సర్పంచ్ రాజేందర్ నాయక్ ఆధ్వర్యంలో ఫ్రీడం ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటిపై జాతీయ జండా రెపరెరలాడాలని సర్పంచ్ రాజేందర్ నాయక్, ఉప సర్పంచ్ మహేష్‌గౌడ్ ప్రజలకు సూచించారు.


వజ్రోత్సవాలలో వేశాధారణతో విద్యార్థుల ర్యాలీ

**మండల పరిషత్ ఆధ్వర్యంలో...**

మండల పరిషత్ కార్యాలయం నుంచి శనివారం ఫ్రీడం ర్యాలిని నిర్వహించారు. ఎంపిపి కార్యాలయం నుంచి కమాన్ మీదుగా పాండురంగ స్వామి ఆలయం గుండా కొత్త కంది నుంచి పాత కంది వరకు జాతీయ జండాలను పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాథోడ్ విజయలక్ష్మి, ఎంపిడిఓ రవీందర్, ఎంపిఓ మహేందర్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, ఎంపిపి అధ్యక్షులు సరళ, నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు లక్ష్మన్‌గౌడ్, నందు కిశోర్, ఖాజా ఖురేషి, కల్యాణి ఖాజా, ఆనంద్‌రావు, జంగయ్య, కోత్వాల్ పబ్లిక్ స్కూల్, ఇక్రా, సేయింట్ ఆన్స్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**రాయికోడ్‌లో..**

**రాయికోడ్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** రాయికోడ్‌లో స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురష్కరించుకుని భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆయా శాఖల అధికారులు, నాయకులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు. రాయికోడ్ నుంచి చిమ్నాపూర్ చౌరస్తా వరకు విద్యార్థులు జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తూ నిర్వహించిన ర్యాలీ ఆకట్టుకుంది.

**పుల్కల్‌లో ..**

**పుల్కల్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత స్వర్ణోత్సవాలను పురష్కరించుకుని శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఫ్రీడమ్ ర్యాలీని నిర్వహించారు. మండల కేంద్రమైన పుల్కల్‌లో పాఠశాల విద్యార్థులు ఉమ్మడి పుల్కల్ మండల ఎంపిపి అధ్యక్షురాలు పట్లోళ్ల చైతన్య విజయభాస్కర్‌రరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం నుంచి ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పరమేశ్వర్, ఎంపిడిఓ మధులత పాల్గొన్నారు. మండల కేంద్రమైన చౌటకూరులో ఉదయం 11 గంటలకు గ్రామ యువకులు అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని శివంపేట, సుల్తా న్‌పూర్, కోర్పోల్, సరాపల్లి, బొమ్మరెడ్డి గూడెం గ్రామాల్లో ఫ్రీడం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**నాగల్‌గిద్ద మండలంలో..**

**నాగల్‌గిద్ద, ఆగస్టు 13, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురష్కరించుకుని శనివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో తిరంగ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సురేఖ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో సాగిన ర్యాలీలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**మనూర్‌లో..**


గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**మనూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** మనూర్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం స్వతంత్ర భారత వజ్రోత్సవాలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఎల్గోయిలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షురాలు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంజీవ్‌రెడ్డి, యం ప్రసాద్, పాఠశాల చైర్మన్ రియాజోద్దిన్, ఉపాధ్యాయులు సంగ్రామ్, అంగన్‌వాడి టీచర్లు లక్ష్మి, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**న్యాల్‌కల్‌లో..**

**న్యాల్‌కల్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు ఆయా గ్రామాల్లో శనివారం ఫ్రీడమ్ ర్యాలీ నిర్వహించారు. కులమతాలకు అతీతంగా చిన్నా పెద్ద తేడా లేకుండా రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలు ర్యాలీల్లో పాల్గొని తమ దేశ భక్తిని చాటుకున్నారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని బైపాస్ రోడ్డులోని శివాజీ మహారాజ్ విగ్రహం నుంచి జహీరాబాద్ రూరల్ సిఐ భరత్‌కుమార్, హద్నూర్ ఎస్ఐ వినయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఆయా శాఖల అధికారులు, న్యాల్‌కల్, మిర్జాపూర్ (బి) గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బాధ్యులు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, అంగన్‌వాడి, హెల్త్ వర్కర్లు, ఆశా వర్కర్లు, పాఠశాలల విద్యార్థుల ర్యాలీ నిర్వహించారు. ఎంపిపి అధ్యక్షురా లు అంజమ్మ, ఎంఇఓ మారుతి రాథోడ్, ఎంపిఓ నాగ భూషణం, ఆయా గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**సిర్గాపూర్‌లో..**

**సిర్గాపూర్, ఆగస్టు 13 ప్రభాతవార్త:** సిర్గాపూర్ మండల పరిధిలోని గైరాన్‌తండా (ఎస్), గ్రామ పంచాయతీలో శనివారం స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా ఫ్రీడం ర్యాలీ నిర్వహించారు. ఉదయం గ్రామంలో ఆయా వీధులు గుండా ర్యాలీగా బయలుదేరి వజ్రోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శానుబాయి దుమానాయక్, సర్పంచ్ శంకర్‌నాయక్, ఉప సర్పంచ్ రాజునాయక్, పంచాయతీ కార్యదర్శి కక్ర గోవింద్‌నాయక్ చౌహాన్, వార్డు సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

**సదాశివపేటలో..**

**సదాశివపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త:** సదాశివపేట పట్టణంలోని మున్సిపల్ కమీషనర్ కృష్ణారెడ్డి అధ్వర్యంలో 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా శనివారం ఐదవ రోజు సదాశివపేట పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం స్థానిక అయ్యప్ప మందిరం నుండి సిద్దాపూర్ గౌని, గాంధీచౌక్ మీదుగా దుర్గమ్మ ఆలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ర్యాలీలో గౌరవ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు పాల్గొని ర్యాలీని జయప్రదం చేశార న్నారు.


ఔదత్‌పూర్‌లో తిరంగ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**మునిపల్లిలో..**

**మునిపల్లి, ఆగష్టు 13, ప్రభాతవార్త:** మన దేశానికి, మనకు స్వాతంత్ర్య సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తిఅయినందున గ్రామం నుండి, పట్టణాలు, నగరాలతో దేశమంత వజ్రోత్సవ వేడుకల సంబురాలను ప్రజలు ఘనంగా నిర్వహించుకుంటున్నారు. కులమతాలకు అతీతంగా, చిన్నపెద్ద తేడాలేకుండా అన్ని రాజకీయలకు అతీతంగా ప్రజలందరూ ఈ వజ్రోత్సవ వేడుకలను పండుగల జరుపుకుంటున్నారు. ప్లకార్డులను, జాతీయ జెండాలను చేత పట్టుకొని మహనీయుల గీతాలాపా నాలతో మునిపల్లి మండలంలోని మునిపల్లి చైరస్తానుండి బుధేర వరకు ఫ్రీడం రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గౌడిగామ శైలజశి వశంకర్, జెడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్, తెరాసా రాష్ట్ర నాయకులు సాయికుమార్, తాహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీఓ రమేష్‌చంద్ర కులకర్ణి, తెరాసా మండల ప్రధాన కార్యదర్శి మంతూరి శశికుమార్, నాయకులు అల్లం నవాజ్‌రెడ్డి, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఆయా శాఖల అధికారులు, పోలీస్ అధికారులు, విద్యార్థులు పాల్గొని ఫ్రీడం ర్యాలీని విజయవంతం చేశారు.

**కంగ్టిలో..**

**కంగ్టి, ఆగస్టు 13, ప్రభాతవార్త:** కంగ్టి గ్రామంలో సుభాష్ చంద్రబోస్ కూడలి వద్ద శనివారం నాడు వజ్రోత్సవాల్లో భాగంగా కంగ్టి ఎంపీపీ సంగీతవెంకట్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీపీ రేఖపాటీల్, జెడ్పీటీసీ కొట లలితఆంజనేయులు, సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థులతో త్రివర్ణ రంగుల బెలూన్స్‌లను గాలిలో వదిలారు. కంగ్టి సుభాష్ చంద్రబోస్ కూడలి నుండి ఛత్రపతి శివాజీ చౌరస్తా వరకు సంబంధిత మండల అధికారులు, గ్రామయువత, ప్రజాప్రతినిధులు, విద్యార్థులతో ఫ్రీడం ర్యాలీ నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలు వేశారు.

**మల్గిలో ..**

**న్యాల్‌కల్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** స్వతంత్ర భాతర వజ్రోత్సవాలను పురష్కరించుకుని మండలంలోని మల్గి గ్రామంలో శనివారం ర్యాలీ నిర్వహిచారు. గ్రామ సర్పంచ్ మారుతి యాదవ్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు జాతీయ పతాకాలను పట్టుకుని నినాదాలు చేస్తూ నిర్వహించిన ర్యాలీ ఆకట్టుకుంది. కారర్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు శివానంద శ్రీపతి, వార్డు సభ్యులు సిదారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు, పంచాయితీ కార్మికులు, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.


న్యాల్‌కల్‌లో ఫ్రీడమ్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


ఎల్గోయిలో తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


మల్గిలో వజ్రోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**జహీరాబాద్‌లో..**

**జహీరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురష్కరించుకుని నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో శనివారం ఫ్రీడమ్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు బాగారెడ్డి స్టేడియం నుంచి ఎంఆర్‌హెచ్‌స్ పాఠవాల వరకు నిర్వహించిన ర్యాలీ ఆకట్టుకుంది. భారీ జాతీయ పతాకాన్ని విద్యార్థులు చేతపట్టుకుని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ రమేష్‌బాబు, డిఎస్‌పి రఘు, సిఐ తోట భూపతి, మున్సిపల్ కమీషనర్ సుభాష్‌రావు, తహీసీల్దార్ నాగేశ్వర్‌రావు,ఎంఇఓ బస్వరాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు విజయరాణి, శ్రీకాంత్, పరమేశ్వర్, మంకాల్ సుభాస్, అల్లాడి నర్సింలు, మోయోద్దిన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మునిపల్లి చౌరస్తా నుండి బుధేర వరకు ఫ్రీడం రన్ నిర్వహిస్తున్న దృశ్యం


విద్యార్థులు ఫ్రీడమ్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


కంగ్టిలో ఫ్రీడమ్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


జహీరాబాద్‌లో ఫ్రీడమ్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## ఆధైర్య పడకండి... మీకు మేమున్నాం

### నర్సారెడ్డి కుటుంబాన్ని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి రాజిరెడ్డి భరోసా

**కొల్చారం, ఆగస్టు 13, ప్రభాతవార్త:** ఆదర్యపడవద్దు... ఆత్మసైర్థం కోల్పోవద్దు మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు రవీందర్‌రెడ్డి, అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ అన్నారు. కొల్చారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నర్సారెడ్డి అనారోగ్యంతో గత నాలుగు రోజు క్రింత మృతిచెందిన విషయం తెలుసుకొని కుటుంబాసభ్యులు రాంరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి లును కాంగ్రెస్ పార్టీ నేతలు ఆవుల రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, ఆంజనయులు గౌడ్ లు పరామార్శించి ఓదార్చి, ఆదైర్యపడొద్దని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు నర్సారెడ్డి పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగులగారి మల్లేశం గౌడ్, పుల్లబోయేన మల్లేశం, కొడిపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యేళ్లగారి శ్రీనివాస్‌రెడ్డి, దుర్గేష్ తదితరుల పాల్గొన్నారు.

## ఇళ్లపై జాతీయ జెండాలను ఆవిష్కరించి దేశభక్తిని చాటాలి

### భారీ ర్యాలీలో నిర్వహించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

**నిజాంపేట్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** త్రివర్ణ పతకాం మన దేశ ఔన్నత్యానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ గూండెలే నిండా జాతీయ భావంతో ముందుకు సాగాలని, దేశ సమైక్యతను పాటుపడాలిసన అవసరం ఎత్తైన ఉందని ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ దేశెట్టి సిద్ద రాములు పేర్కొన్నారు. 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా ఆయా పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. అందులో భాగంగా మండల కేంద్రంలో శనివారం నాడు గ్రామ సర్పంచ్ గేరిగెంటి అనుష ఆధ్వర్యంలో భగత్‌సింగ్ విగ్రహం నుండి గాంధీ విగ్రహం వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి భారత మాతకు జేజేలు కొట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలకు స్వాతంత్ర్యం మించిన పండుగ లేదని, 75వ వజ్రోత్సవాలు సందర్భంగా స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని ప్రపంచానికి చాటే విధంగా నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ముఖ్యంగా ఎందరో మహానుభావులు స్వాతంత్ర్య సమరయోధులు చేసిన పోరాటాల ఫలితంగానే నేడు దేశ ప్రజలు స్వేచ్ఛ, స్వాతంత్ర్యంతో జీవిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటలక్ష్మి, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, ఉపసర్పంచ్ కొమ్మట బాబు, కార్యదర్శి నర్సింలు, ప్రభుత్వ పాఠశాల పీఈటీ రేఖ, మార్కెట్ కమిటీ డైరెక్టరన వై వెంకటేశం, అంగన్వాడి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేసుల్లో సమయాన్ని వృధా చేయకుండా రాజీ కుదుర్చుకోవాలి

### న్యాయమూర్తి, జూనియర్ సివిల్ జడ్జి అనిత

**నర్సాపూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** కక్షిదారులు కేసులతో కోర్టు చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృధా చేసుకోకుండా రాజీ కుదుర్చుకోవడమే ఉత్తమమైన మార్గమని న్యాయమూర్తి, జూనియర్ సివిల్‌జడ్జి, లీగల్ సర్వీసెస్ మండల కమిటీ చైర్మన్ కె.అనిత పేర్కొన్నారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జిల్లా చైర్మన్ ఆదేశాల మేరకు లీగల్ సర్వీసెస్ మండల కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో కోర్టులో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా కె.అనిత మాట్లాడుతూ ఇరువర్గాల వారు తగాదాలు పడి కేసులు నమోదై కోర్టు చుట్టూ తిరుగుతూ విలువైన సమ యాన్ని వృధా చేసుకోకుండా రాజీ కుదుర్చుకోవాలన్నారు. చట్టవిరుద్దంగా తగాదాలకు పోకుండా చట్టానికి లోబడి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్‌లు తీసుకుని వాహనాలు నడపాలని సూచించారు. అంతకుముందు స్వతంత్ర్య వజ్రోత్సవ కార్యక్రమం శుబాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రాఘవేంద్ర, ప్రభుత్వ సహా న్యాయవాది సత్యనారాయణ, బార్ ప్రసిడెంట్ అంజిరెడ్డి, సిఐ షేక్‌లాల్ మధార్, ఎస్ఐ గంగరాజు, చిలిపిచెడ్ ఎస్ఐ ఎండి గౌస్, కౌడిపల్లి ఎస్ఐ శివప్రసాద్‌రెడ్డి, నర్సాపూర్ కోర్టు న్యాయవాదులు ప్రకాష్, ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, స్వరూపరాణి, ప్రభు, నాగరాజు, కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 2928 కేసులు పరిష్కారం

### -జిల్లా ఇంచార్జి జడ్జి సుదర్శన్

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 2928 కేసులు పరిష్కారం అయినట్లు జిల్లా ఇంచార్జి జడ్జి జి సుదర్శన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని సంగారెడ్డి, జహీరాబాద్, జోగిపేట, నారాయణఖేడ్ కోర్టులలో కలలిపి 11 లోక్ అదాలత్ బెంచీలను ఏర్పాటు చేశామని తెలిపారు. సామరస్య పూర్వకంగా రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడంతో ఇరువర్గాలకు ప్రయో జనం చేకూరుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 9 ఎంవిఏపి, 41 సివిల్, 2761 క్రిమి నల్ కాంపౌండింగ్, 117 బ్యాంక్ రికవరీ కేసులు పరిష్కారం అయినట్లు పేర్కొన్నారు. కేసుల పరిష్కారానికి సహకరించిన వారిని అభినందించారు.

## ఘనంగా ఆరాధన దినోత్సవం


ఆరాధన దినోత్సవాన్ని జరుపుకుటున్న దృశ్యం

**జహీరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** గురు రాఘవేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలను శనివారం పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని వాసవి ఫంక్షన్ హాల్‌లో రాఘవేంద్ర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వారి 351వ ఆరాధన ఉత్సవాలను కనుల పండువగా జరుపుకున్నారు. రాఘవేంద్రస్వామికి అర్చకులు గిరీష్‌మహారాజ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలతో పాటు ఆరాధన కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. పూజల అనంతరం మహిళలు లలిత సహస్రనామం పఠనం చేశారు. కార్యక్రమంలో బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామణి 1008 అవదూతగిరి మహారాజ్ (అప్పగారు), వస్త్ర వ్యాపారులు అల్లాడి వీరేశం గుప్తా, పట్టణ సిఐ తోట భూపతి, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు మంకాల్ సుభాష్, అల్లాడి నర్సింలు, సిద్దివినాయక దేవస్థానం కమిటి బాధ్యులు కల్వ చంద్రశేఖర్ తదితరుల పాల్గొన్నారు.

**జేఈఈ మెయిన్స్‌లో 99.2 మార్కులు సాధించిన విద్యార్థి**

బైజూస్ ఇనిస్టిట్యూట్‌కు చెందిన విద్యార్థి సాకేత్‌రెడ్డి వేముల జెఈఈ మెయిన్స్2022 పరీక్షల రెండవ సెషన్లో 99.2 పర్సంటైల్‌కు పైగా మార్కులను సాధించి సంచనం సృష్టించాడు. నేషనల్ టెస్టింగ్ సంస్థ వెల్లడించిన ఈ ఫలితాలే ఇంజినీరింగ్ కోసం నిర్వహించిన రెండు ఉమ్మడి ప్రవేశ పరీక్షల అత్యంత ప్రతిష్టాకరమైనది ఇది.